# ప్రకాశించేది ఎవరు...

నెల్లూరు, ఒంగోలు : ఆది నుంచి వైసీపీకి పట్టున్న జిల్లాలపై టీడీపీ కన్నేసింది. గత ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన నెల్లూరు జిల్లాలో స్పెషల్ ఫోకస్ పెట్టింది. కీలక నేతలను పార్టీలోకి చేర్చుకొని అధికార పార్టీకి దెబ్బకొట్టాలని భావిస్తోంది. పోయేవాళ్లు పోని ఉన్న వాళ్లు ఏం తక్కువ కాదని వారినే బరిలో దింపి సై అంటోంది ఫ్యాన్ పక్షం దీంతో ఇక్కడి రాజకీయం ఆసక్తిగా మారింది. నెల్లూరు జిల్లా తొలి నుంచి కాంగ్రెస్‌పార్టీకి కంచుకోట...వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆ కోటను మరింత పటిష్ఠపరిచారు. ఆ తర్వాత వైసీపీ ఆవిర్భావం తర్వాత మెజార్టీ సీట్లు ఆ పార్టీ ఖాతాలోవేసుకుంది. గత ఎన్నికల్లో అయితే ఏకంగా జిల్లా మొత్తం క్లీన్‌స్వీప్ చేసి నెల్లూరు జిల్లాపై జగన్ మరింత పట్టు సాధించారు. కానీ ఈసారి ఎన్నికలు దగ్గరపడేకొద్దీ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. జగన్ సొంత మనుషులు అనుకున్నవారు ఒక్కొక్కరుగా ఆయనకు దూరం జరిగారు. జగన్ భక్తుడిగా పేరుగాంచిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డ్ ) తొలుత అసమ్మతిగళం వినిపించారు. మంత్రివర్గంలో చోటుదక్కకపోవడంతో తీవ్ర నిరుత్సాహానికి గురైన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పార్టీ కార్యక్రమాలకు అంటీముట్టనట్టు వ్యవహరించి క్రమంగా దూరమయ్యారు. ఈసారి ఎన్నికల్లో జగన్ టిక్కెట్ ఇవ్వడని ముందే గ్రహించిన మేల్కొన్న కోటంరెడ్డి...నిరసన గళం వినిపించారు. ఆయనకు మరో ఎమ్మెల్యే....మాజీమంత్రి ఆనంరామనారాయణరెడ్డి( జతకలిశారు. వీరితోపాటు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సైతం తోడవ్వడంతో...నెల్లూరు జిల్లాలో వైసీపీ ఒక్కసారిగా కుదుపునకు లోనైంది. ఈ అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడటంతో పార్టీ నుంచి వారి ముగ్గురిని జగన్ సస్పెండ్ చేశారు. దీంతో వారు తెలుగుదేశం( పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ టిక్కెట్ తెలుగుదేశం పార్టీ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దక్కించుకోగా.... ఎట్లాగైనా ఆయన్ను ఓడించాలన్న లక్ష్యంగా జగన్ ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని బరిలో దించారు.

అర్థబలంలో గట్టి నేతగా పేరున్న ఆదాలపై కోటంరెడ్డి ఏవిధంగా పైచేయి సాధిస్తారో వేచి చూడాల్సిందే.మంత్రి గౌతమ్‌రెడ్డి మృతితో ఆత్మకూరులో ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇప్పుడు ఇదేస్థానం నుంచి మరోసారి ఆయన పోటీపడుతుండగా... వెంకటగిరి నుంచి గెలుపొందిన ఆనం రాంనారాయణరెడ్డికి టీడీపీ ఆత్మకూరు సీటు ఇచ్చింది. గతంలో ఆయన ఇక్కడ గెలిచిన అనుభవం ఉండటంతో చంద్రబాబు ఆనం రాంనారాయణరెడ్డికి నచ్చజెప్పి ఒప్పించారు. రాజకీయంగానూ, ఆర్థికంగానూ రెండు కుటుంబాలకు జిల్లాలో మంచి పేరు ఉండటంతో ఇక్కడ వీరిరువురి మధ్య పోటీ ఆసక్తి రేపుతోంది.నెల్లూరు సిటీ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న వైసీపీ ఫైర్‌బ్రాండ్ అనిల్‌కుమార్ యాదవ్‌ను నరసరావుపేట ఎంపీగా పంపించడంతో...సిటీ డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్‌కు వైసీపీ సీటు ఇచ్చింది. ఆయనపై నారాయణ విద్యాసంస్థల అధినేత నారాయణ పోటీ పడుతున్నారు. మరో కీలక నియోజకవర్గం సర్వేపల్లి నుంచి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి )మరోసారి బరిలో నిలిచారు. ఆయనపై పోటీకి మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆసక్తి చూపుతున్నా....ఇప్పటికే పలుమార్లు అక్కడ నుంచే ఆయన ఓటమిపాలవ్వడంతో టీడీపీ దీటైన అభ్యర్థి కోసం అన్వేషిస్తోంది.వెంకటగిరిలో ఈసారి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కుమార్తె లక్ష్మీప్రియను తెలుగుదేశం పార్టీ పోటీలో నిలపగా....వైసీపీ నుంచి మాజీముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి కుమారుడు రామ్‌కుమార్‌రెడ్డి పోటీలో ఉన్నారు. కోవూరులో ఇప్పటికే ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. వైసీపీ తరఫున ఆయన మరోసారి టిక్కెట్ దక్కించుకోగా.....వైసీపీ నుంచి తెలుగుదేశంలో చేరిన మాజీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భార్య ప్రశాంతిరెడ్డికి టీడీపీ టిక్కెట్ ఇవ్వడంతో ఇక్కడ పోటీ ఆసక్తికరంగా మారింది. ఆర్థికంగా బలమైన నేతగా ఉన్న వేమిరెడ్డి ధాటికి ప్రసన్నకుమార్‌రెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తాడో చూడాలి.వైసీపీకి బలమైన జిల్లాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా కూడా ఒకటి. గత ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంది.

అయితే ఈసారి ఎన్నికలకు ముందు కొంత ఒడిదొడుకులకు లోనైనా....మళ్లీ కుదురుకుంది. మాజీమంత్రి బాలినేని శ్రీనివాసులరెడ్డి పార్టీ మారతారని జోరుగా ప్రచారం సాగినా...ముఖ్యమంత్రి జగన్ పలుమార్లు ఆయనతో చర్చించి బయటకు వెళ్లకుండా పార్టీలోనే కొనసాగేలా చేయడంలో సఫలమయ్యారు. మరోసారి ఆయన ఒంగోలు నుంచే బరిలో దిగుతుండగా..ఆయనపై పాత ప్రత్యర్థి దామచర్ల జనార్థన్ మరోసారి పోటీపడుతున్నారు.మరో కీలక నియోజకవర్గం అద్దంకి నుంచి సిట్టింగ్ తెలుగుదేశం ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పోటీపడుతున్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న గొట్టిపాటిని వైసీపీలో లాగేందుకు జగన్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. రవి మాత్రం మొండిగా ఆయనకు ఎదురునిలిచారు. రవిని ఎదుర్కొనే దీటైన అభ్యర్థి కోసం అన్వేషించిన జగన్... పలువురు అభ్యర్థులను మార్చిన జగన్ చివరకు చిన్న హనిమిరెడ్డికి టిక్కెట్ కేటాయించారు. సామాజికవర్గం పరంగా, ఆర్థికంగా బలమైన గొట్టిపాటి రవిని హనిమిరెడ్డి ఏమాత్రం పోటీ ఇస్తాడో చూడాలిపర్చూరులోనూ ఈసారి పాగా వేసేందుకు జగన్ ఎన్నో ఎత్తులు వేశారు. బీరాల నుంచి ఆమంచి కృష్ణమోహన్‌ను ఇన్‌ఛార్జిగా నియమించగా...స్థానిక నేతలతో ఆయనకు పొసగలేదు. చివరకు ఎడం బాలాజీకి వైసీపీ టిక్కెట్ ఇచ్చింది. ఆయనపై సిట్టింగ్ తెలుగుదేశం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పోటీ చేయనున్నారు. ఇక దర్శి వైసీపీ టిక్కెట్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి వైసీపీ కేటాయించగా...అదే పార్టీ నుంచి తెలుగుదేశంలోకి మారనున్న మాజీమంత్రి శిద్దారాఘవరావుకు టిక్కెట్ కేటాయించే అవకాశం ఉంది. సంతనూతలపాడు నుంచి మంత్రి మేరుగ నాగార్జున, కొండపి నుంచి మరో మంత్రి ఆదిమూలపు సురేశ్ బరిలో దిగుతున్నారు. వీరిపై విజయకుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి పోటీ పడుతున్నారు.

# మోడీ..ఆచితూచి అడుగులు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడింది. వచ్చే ఎన్నికలకు మూడు పార్టీలు కలసి వెళుతున్నాయి. కాని ఒకరిపై ఒకరికి నమ్మకం లేదు. పార్టీ అగ్రనాయకత్వం నుంచి కింది స్థాయి క్యాడర్ వరకూ అనుమానాలు. నిజంగా పొత్తు ఉందా? అన్న సందేహాలు ఆ పార్టీల క్యాడర్ లో కనిపిస్తుండటం ఇప్పుడు నేతల్లో ఆందోళన కలిగిస్తుంది. ఒక పార్టీ నుంచి మరొక పార్టీకి ఓట్లు బదిలీ అవుతాయా? అన్న అనుమానాలు అందరిలోనూ ఉన్నాయి. చిలకలూరిపేటలో జరిగిన సభతో తొలిగిపోవాల్సిన అనుమానాలు మరింత పెరిగినట్లే కనిపిస్తుంది. అసలు బీజేపీ తమతో మనస్ఫూర్తిగా పొత్తు పెట్టుకుందా? అన్నది తెలుగుదేశం పార్టీ నేతలను వేధిస్తున్న ప్రశ్న. వాళ్లకు కూడా అలవాటే.. అర్థమయిందా రాజా? డీలా పడ్డ నేతలు... ఎందుకంటే మోదీ వ్యవహారశైలి చూస్తుంటే జగన్ ను రాజకీయంగా దూరం చేసుకునే పరిస్థితి మాత్రం కనిపించడం లేదంటున్నారు. అందుకే ఆయన జగన్ పై విమర్శలు చేయకుండా దాటవేసి వెళ్లిపోయారంటున్నారు. చంద్రబాబును ప్రశంసించడం కాదు వాళ్లకు కావాల్సింది.. జగన్ ను దూషించడం.. విమర్శించడం.. కానీ అది మాత్రం జరగలేదు. ఆ ఒక్కటీ అడక్కు అన్నట్లు ఆయన సభలో పాల్గొని వెళ్లిపోయారు. సభలో మోదీ ప్రసంగం ప్రారంభమయ్యే వరకూ ఉత్సాహంగా ఉన్న టీడీపీ, జనసేన నేతలు అది ముగిసిన తర్వాత మాత్రం డీలా పడ్డారని చెప్పాలి. కానీ ప్రధానికి చెప్పేదెవరు? ఆయనను డైరెక్ట్ చేయగలిగిన సత్తా, శక్తి ఇక్కడ ఎవరికి ఉంది? ఆలింగనంతో అనుమానాలు... ఇప్పుడు అదే అనుమానం మరింత బలపడింది. బీజేపీతో చంద్రబాబు పొత్తు పెట్టుకుంది ఓట్లు వచ్చి పడతాయి అని కాదు... ఎలక్షనీరింగ్ కోసమే. ఎన్నికల్లో వైసీపీ ఎలాంటి ఇబ్బందులను పెట్టకుండా నిరోధించేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయపడుతుందనే ఆయన పొత్తుకు సిద్ధమయ్యారు. ఎంతో కాలం వేచి ఉండి మరీ ఆలింగనం చేసుకున్నారు. కానీ ఆ ఆలింగనం పైపైకే అని ఇప్పుడిప్పుడే టీడీపీ నేతలకు అర్థమవుతుందట. దక్షిణాదిని నాలుగు సీట్లు గెలుచుకోవాలన్న ఉద్దేశ్యంతోనే తమతో పొత్తు పెట్టుకున్నారన్న విషయం అర్థమయ్యే లోగా అంతా జరిగిపోయిందని ఒక తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వాపోతుండటం విశేషం. కేసీఆర్ హయాంలో మాదిరిగానే? నాటి పరిస్థితులకు... 2014 ఎన్నికల పరిస్థితులకు.. నేటికి చాలా వ్యత్యాసం ఉంది. అప్పుడు మోదీ అధికారంలోకి రాలేదు. అప్పటి వరకూ చంద్రబాబు రాజకీయాల్లో సీనియర్. పవన్ నేరుగా పోటీ కూడా చేయలేదు. కేవలం మద్దతు మాత్రమే ఇచ్చారు. కానీ ఇప్పుడు అలా కాదు.

మోదీ స్ట్రాంగ్ అయ్యారు. ఆయనకు ఎవరు ఏంటో తెలుసు. మోదీ చంద్రబాబును నమ్మరు. అలాగే చంద్రబాబు మోదీని విశ్వసించరు. ఇద్దరికీ పవన్ కల్యాణ్ పై పెద్దగా ఆశలు లేవు. పవన్ ఒక్కరే వారిద్దరినీ గుడ్డిగా నమ్ముతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కూటమిలోని మూడు పార్టీల ఓట్లు ఏ మేరకు బదిలీ అవుతాయన్న చర్చ టీడీపీలో బాగానే జరుగుతుంది. ఒకసారి పొత్తులో భాగంగా నియోజకవర్గంలో పట్టు కోల్పోతే ఇక భవిష్యత్ లో తమకు రాదన్న భయం టీడీపీ నేతల్లో కూడా ఉంది. అందుకే నేతలను ఎంతగా బుజ్జగించినా.. సముదాయించినా.. మనసులో మాత్రం అనుమానాలు.. రాజకీయ భవిష?యత్ పై సందేహాలు మాత్రం అలాగే ఉన్నాయి. మరి చివరకు ఏం జరుగుతుందన్నది చూడాల్సి ఉంది.

# రాయలసీమలో పట్టు సాధించేదేలా

కడప : రాయలసీమలో వైఎస్ జగన్ కు ఎదురు లేదు. అది మొన్నటి వరకూ వినిపించిన టాక్. కానీ రాను రాను పరిస్థితుల్లో మార్పు కనిపిస్తుంది. క్రమంగా విపక్షాలు బలం పుంజుకుంటున్నాయి. అభ్యర్థుల మార్పు కావచ్చు. స్థానిక పరిస్థితులు సహకరించకపోవడం కావచ్చు. ఏది ఏమైనా ఈసారి రాయలసీమలో గతంలో వచ్చిన సీట్లు ఈసారి దక్కుతాయా? అన్న అనుమానాలు వైసీపీ నేతల్లోనే కలుగుతున్నాయి. వైసీపీ నేతల్లో నెలకొన్న విభేదాలతో పాటు క్యాడర్ లో అలుముకున్న అసంతృప్తి కూడా ఒక కారణంగా గుర్తించారని చెబుతున్నారు. వైసీపీకి ఓటు బ్యాంకు ఎక్కువగా ఉన్న రాయలసీమలోనే కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. నాలుగు జిల్లాల్లో... రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో గత ఎన్నికల్లో ప్రస్తుత ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కేవలం మూడు స్థానాలకే పరిమితమయింది. కడప జిల్లాలో పది పదికి పది స్థానాలను వైసీపీ కైవసం చేసుకుంది. కర్నూలు జిల్లాలోనూ ఫ్యాన్ పార్టీ గత ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసింది. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో మాత్రం కొన్ని స్థానాలను కోల్పోయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ, హిందూపురంతో పాటు చిత్తూరు జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో టీడీపీ గెలిచింది. మిగిలిన అన్ని స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. అంత పెద్ద సంఖ్యలో సీట్లు గెలవడం కారణంగానే వైసీపీకి గత ఎన్నికల్లో 151స్థానాలు దక్కాయి. అయితే ఈసారి కడప, అనంతపురం జిల్లాల్లో కొంత ఫ్యాన్ పార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయని ఆ పార్టీ నేతలే చెబుతున్నారు. కడప జిల్లాలో రాజంపేట, కమలాపూర్, మైదుకూరు వంటి స్థానాల్లో టీడీపీ ఈసారి గట్టి పోటీ ఇచ్చే అవకాశాలున్నాయి. అయితే అనంతపురం జిల్లాలో మాత్రం టీడీపీకి ఎక్కువ సంఖ్యలో స్థానాలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈసారి ఐదారు స్థానాలకు మించి వైసీపీకి రావన్న అంచనాలు వినపడుతున్నాయి. చిత్తూరు, కర్నూలు జిల్లాలో కొంత పరవాలేదని అంటున్నారు. అదే జరిగితే సీమలో జగన్ పార్టీ అతి తక్కువ స్థానాలు దక్కే అవకాశముంది. ఈ ప్రభావం అధికారంలోకి రావడంపైన కూడ పడనుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. గ్రామీణ స్థాయిలో ఓటు బ్యాంకు వైసీపీకి బలంగా ఉన్నప్పటికీ వర్గ విభేదాలే ఆ పార్టీ కొంప ముంచేట్లు కనిపిస్తున్నాయి. నేతల మధ్య కొరవడిన సహకారంతో పాటు క్యాడర్ లో నెలకొన్న నిరాశ, నిస్పృహలు కూడా సీమలో జగన్ పార్టీ బలహీన పడటానికి కారణంగా చెబుతున్నారు.

అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉండటంతో నష్ట నివారణ చర్యలు చేపడితే ఏదైనా మార్పు వచ్చే అవకాశముందని కూడా అంటున్నారు. రాప్తాడులో సిద్ధం సభ జరిగింది. ఈ సభ తర్వాత కూడా పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదంటున్నారు. రెడ్డి సామాజికవర్గం కూడా ఫ్యాన్ పార్టీ పట్ల గుర్రుగా ఉందంటున్నారు. ఇప్పటి వరకూ అయితే మాత్రం సీమలో కొంత పైచేయి వైసీపీదే అయినా గత ఎన్నికల్లో వచ్చిన సీట్లు మాత్రం రావదన్న అంచనాలు మాత్రం బలంగా వినిపిస్తున్నాయి.

# పలమనేరులో గెలుపు ఎవరది

తిరుపతి : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సీనియర్ నాయకులలో అమర్ నాథ్ రెడ్డి ఒకరు. ఆయన పై గత ఎన్నికల్లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సిఫారసుతో నిలబడిన సాధారణ నాయకుడు వెంకటేష్ గౌడ్ గెలుపొందారు. ఈ సారి కూడా ఆయనకే టిక్కెట్ ఖరారు చేసారు. ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారనేది ఆసక్తి గా మారింది. పలమనేరు నియోజకవర్గం కర్ణాటక రాష్ట్ర సరిహద్దు. ఇక్కడ ఉన్న మండలాల్లో చాల వరకు కర్ణాటక రాష్ట్రంలోనే ఉపాధి, ఉద్యోగాలు సాధించి ఉ ంటారు. పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లె, పెద్దపంజాణి వెంకటగిరి కోట (వి.కోట) మండలాలు ఉన్నాయి. 2019 నాటికి ఈ నియోజకవర్గంలో మొత్తం 2,55,870 మంది ఓటర్లు ఉన్నారు. మాజీ మంత్రి అమర్ నాథ్ రెడ్డి వారసత్వంగా తండ్రి నుంచి రాజకీయ ప్రవేశం చేశారు.

2009 ఎన్నికల్లో టీడీపీ నుంచి అమర్ నాథ్ రెడ్డి పోటీ చేసి గెలుపొందారు. తర్వాత మొదట కాంగ్రెస్‌కు.. వైఎస్ చనిపోయినతర్వాత వైసీపీ గూటికి చేరి ఎమ్మెల్యే అయ్యారు. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లోనూ గెలిచారు. 2016 లో వైసీపీ నుంచి ఎమ్మెల్యే హోదా లో టీడీపీ పార్టీ లో చేరారు. ఆ తరువాత జరిగిన మంత్రిమండలి సర్దుబాటు లో పరిశ్రమలు, ఆహార శుద్ధి, అగ్రి బిజినెస్, కామర్స్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖల మంత్రిగా భాద్యతలు చేపట్టారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో ఉన్నారు.ఎన్.వి.జి ట్రస్ట్ పేరిట నియోజకవర్గంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వైసీపీ పార్టీ నాయకుడిగా ఎదిగారు. సాధారణ నాయకత్వం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. రాజకీయంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న ఆయన రెండో సారి వైసీపీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి బరిలో నిలిచారు.వైసీపీ పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్ది పై ఆ పార్టీ నాయకులు అసంతృప్తిలో ఉన్నారు. నియోజకవర్గంలో నాయకులకు ఎలాంటి పనులు చేయలేదని. పార్టీ తరపున నామినేటెడ్ పదవులు సైతం లేవని. గతంలో నుంచి పార్టీ కోసం పని చేసిన సీనియర్లను పట్టించుకోవడం లేదని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని. అమర్ నాథ్ రెడ్డి సమయంలో వేసిన పునాదులు ఏవి చేయలేదని. నిరుద్యోగులకు ఎటువంటి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోలేదని అంటున్నారు. మరో వైపు మన రాష్ట్రం నుంచి కర్నాటక కు అధిక ధరలకు ఇసుక అమ్ముకున్నారని., వైసీపీ నాయకులు అక్రమ మద్యం తరలించేందుకు సహకరించారనే ఆరోపణలు ఉన్నాయి. కాగా వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అందించిన పధకాలు, అభివృద్ధితో ప్రజలు తనను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అమర్ నాథ్ రెడ్డి .. తన పార్టీ నాయకులను కలుపుకోవడం లో కొంత విఫలమయ్యారని, కష్ట సమయంలో వారికి అండగా నిలబడకుండా తప్పించుకున్నారని అంటున్నారు. టీడీపీ పార్టీ గ్రామ స్థాయిలో బలంగా ఉన్న నాయకత్వ లోపం కారణంగా కొంత అసంతృప్తితో ఉన్నారు. జనసేన నాయకులు కొంత మేర ఉన్న వారు పొత్తులో భాగంగా తప్పనిసరి టీడీపీ కి మద్దతు ఇస్తున్నారు. కాగా టీడీపీ నుంచి ఆశించిన స్థాయిలో ప్రచారంలో మాత్రం దూకుడు కనిపించడం లేదు. బీజేపీ ఊసే లేకపోవడం గమనార్హం. గతంలో తాను నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి.. టీడీపీ హామీలు తనను విజయం సాధించేలా చేస్తాయని అంటున్నారు. ఇద్దరు పాత ప్రత్యర్థులు పోటీ చేస్తుండడంతో పలమనేరు రాజకీయం వేడెక్కింది.

# జనసేనలోకి వంగవీటి..

విజయవాడ : : ఏపీలో రాజకీయాలు హీట్ ఎక్కుతున్నాయి. అన్ని పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. ఈ తరుణంలో నేతలు భవిష్యత్తును వెతుక్కుంటూ పార్టీల్లో చేరుతున్నారు. తాజాగావంగవీటి రాధాకృష్ణ జనసేన లో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. జనసేనకు పొత్తులో భాగంగా 21 స్థానాలను కేటాయించిన సంగతి తెలిసిందే. అందులో కృష్ణాజిల్లా అవనిగడ్డ ఉంది. ఆ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని రాధా భావిస్తున్నట్లు సమాచారం. జనసేన తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి మధ్యవర్తిత్వంతో రాధా జనసేనలో చేరనున్నట్లు తెలుస్తోంది.గత ఎన్నికల్లో విశాఖ సెంట్రల్ నియోజకవర్గం వైసీపీ తరపున రాధా టికెట్ ఆశించారు. కానీ జగన్ టికెట్ ఇవ్వలేదు. మల్లాది విష్ణుకు కేటాయించడంతో తీవ్ర మనస్థాపానికి గురైన రాధా టిడిపిలో చేరారు. అప్పటికే తెలుగుదేశం పార్టీలో అభ్యర్థులు ఖరారు అయ్యారు. దీంతో ఆయన టిడిపి తరఫున ప్రచారానికి పరిమితం అయ్యారు. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. దీంతో రాధా సైలెంట్ అయ్యారు. యాక్టివ్ రాజకీయాలకు దూరమయ్యారు. ఈ ఎన్నికల్లో సైతం తెలుగుదేశం పార్టీ ఆయనకు టికెట్ కేటాయించలేదు. ఆయన ఆశిస్తున్న విజయవాడలోని నగర నియోజకవర్గాల్లో దాదాపు అభ్యర్థులు ఖరారు అయ్యారు. అటు వైసీపీ సైతం అభ్యర్థులను ప్రకటించింది. ఈ తరుణంలో రాధా చుట్టూ రకరకాల ప్రచారం జరిగింది. వైసీపీలోకి వెళతారని ఒకసారి.. జనసేనలో చేరతారని మరోసారి పెద్ద ఎత్తున టాక్ నడిచింది. కానీ ఆయన ఏ పార్టీలో చేరలేదు. అయితే ఇప్పుడు వల్లభనేని బాలశౌరి రిక్వెస్ట్ చేయడంతో జనసేన లో చేరతారని తెలుస్తోంది. 2004లో రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి తొలిసారిగా రాధాకృష్ణ పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైసీపీలో చేరారు. ఆ పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో టికెట్ దక్కకపోవడంతో టీడీపీలోకి వెళ్లారు. అప్పటినుంచి టిడిపిలో కొనసాగుతున్నా యాక్టివ్ గా లేరు. ఈ ఎన్నికల్లో విజయవాడ తూర్పు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తారని టాక్ నడిచింది. కానీ హై కమాండ్ గద్దె రామ్మోహన్ రావు పేరును ప్రకటించింది. దీంతో రాధాకృష్ణను వైసీపీలోకి తీసుకెళ్లి మచిలీపట్నం ఎంపీ టిక్కెట్ కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ అక్కడ కూడా వైసీపీ అభ్యర్థుల ప్రకటన పూర్తయింది. ఈ తరుణంలో తాజాగా మరో వార్త బయటకు వచ్చింది. రాధా జనసేనలో చేరి అవనిగడ్డ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. మచిలీపట్నం సిట్టింగ్ ఎంపీ వల్లభనేని బాలశౌరి జనసేనలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన రాధాను జనసేనలోకి తీసుకెళ్లి అవనిగడ్డ అసెంబ్లీ టికెట్ కేటాయించేలా జనసేన నాయకత్వం పై ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. మరి ఇందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# కూటమికి మందా మద్దతు

విజయవాడ : ఏపీ ఎన్నికల్లో దళితులు ఎటువైపు? వైసీపీ వైపు వెళ్తారా? కూటమి వైపు టర్న్ అవుతారా? బలమైన చర్చ ఇప్పుడు నడుస్తోంది. అయితే దళితుల్లో చీలిక వచ్చి తలోవైపు ఉంటారన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ప్రధానంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ బాహటంగానే ఎన్డీఏకు మద్దతు తెలిపారు. దీంతో మాదిగలు కూటమి వైపు నడిచే అవకాశం ఉంది. మాలలు మాత్రం వైసిపి వైపు అడుగులేస్తారన్నది బహిరంగ రహస్యం. 29 రిజర్వుడు నియోజకవర్గాల్లో వైసిపి 19 స్థానాలను మాలలకు కేటాయించింది. మాదిగలకు కేవలం పది స్థానాలకే పరిమితం చేసింది. దీన్నిబట్టి ఆ పార్టీ ప్రాధాన్యత తెలుస్తోంది. ఈ తరుణంలోనే మంద కృష్ణ మాదిగ ప్రత్యేక ప్రకటన చేయడం విశేషం.కాంగ్రెస్ పార్టీకి దళితులు బలమైన మద్దతు దారులుగా నిలుస్తూ వచ్చారు. ఉమ్మడి ఏపీలో జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ వైపు అడుగులు వేశారు. ఎన్టీఆర్ టిడిపి స్థాపించినప్పుడు మిగతా వర్గాలు ఆ పార్టీకి అండగా ఉన్నా.. దళితులు మాత్రం కాంగ్రెస్ పార్టీ నే తమ పార్టీగా చూసుకున్నారు. అందుకే చంద్రబాబు హయాంలోమాదిగ రిజర్వేషన్లకు జై కొట్టారు. మాదిగల అభిమానాన్ని చూరగొన్నారు. వారిని తమ వైపు తిప్పుకున్నారు. దళితుల్లో చీలిక తేగలిగారు. మాదిగల మద్దతు పొందగలిగారు. అయితే రాష్ట్ర విభజన తో సీన్ మారింది. దళితులు ఏకపక్షంగా వైసీపీ వైపు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ తర్వాత వైసీపీని ఓన్ చేసుకున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీకి దళితుల మద్దతు కరువైంది. మాలలతో పోల్చుకుంటే మాదిగల సంఖ్య ఏపీలో తక్కువగా ఉండడమే అందుకు కారణం.అయితే రాజ్యాంగబద్ధ కేటాయింపులు, సబ్ ప్లాన్ నిధులను వైసీపీ ప్రభుత్వం పక్కదారి పట్టించడంతో ఒక రకమైన ఆగ్రహం ఉంది. దళితుల కోసం ప్రత్యేక పథకాలు కేటాయించకపోవడం, నవరత్నాల్లోనే వారి లెక్కలు చూపించడం వంటి కారణాలతో అసంతృప్తి అలుముకుంది. దీంతో ఒక రకమైన చేంజ్ కనిపిస్తోంది. మరోవైపు మంద కృష్ణ మాదిగ ద్వారా మాదిగలను పూర్తిగా కూటమి వైపు టర్న్ అయ్యేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ ఎన్నికల్లో కృష్ణ మాదిగ బిజెపికి సపోర్ట్ చేశారు. బిజెపితోనే మాదిగ రిజర్వేషన్లు సాధ్యమని భావిస్తున్నారు. అందుకే ఏపీలో కూటమికి మద్దతుగా ప్రత్యేక ప్రకటన చేశారు. దీనిపై మాలలు ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. అయితే ఇప్పటికే మాల సామాజిక వర్గం వైసీపీకి ఏకపక్షంగా మద్దతు తెలపడంతో.. ఆ నష్ట నివారణకు మాదిగలను వినియోగించుకోవాలని ప్రధాని భావించారు. అటు చంద్రబాబు ఆలోచన కూడా అదే విధంగా ఉంది. అందుకే మందకృష్ణ మాదిగతో ప్రత్యేక ప్రకటన చేయించినట్లు తెలుస్తోంది.

# దుమ్మురేపుతున్న వివేకం

విజయవాడ : ఏపీలో ఎన్నికల పోరు మొదలైంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. అధికార పార్టీ వైసీపీతో పోటీ పడుతున్నాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాజకీయ సభలు, నాయకుల ఆరోపణలు - ప్రత్యారోపణలతో ఆ వాతావరణం వేడెక్కుతోంది. ముఖ్యంగా ప్రచార పర్వం రణరంగాన్ని తలపించేలా సాగుతున్నాయి. ఏపీలోని రాజకీయ రణరంగం వెండితెరకూ పాకింది. వైసీపీకి మద్దతుగా మహి వి రాఘవ్ 'యాత్ర 2', రామ్ గోపాల్ వర్మ 'వ్యూహం', 'శపథం' సినిమాలు తీశారు. వైసీపీకి వ్యతిరేకంగా 'రాజధాని ఫైల్స్' వచ్చింది. ఇప్పుడు మరో సినిమా, వైఎస్ వివేకానంద రెడ్డి బయోపిక్ 'వివేకం' రాబోతోంది. మార్చి 22న యూట్యూబ్ / వెబ్‌సైట్‌లో ఈ సినిమా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాను ట్రైలర్ షేక్ చేస్తోంది.వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు ఏపీ, తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. తొలుత గుండెపోటుతో మరణించారని వెల్లడించారు. ఆ తర్వాత గొడ్డలి పోటుకు ప్రాణం పోయిందని స్పష్టమైంది. ప్రస్తుతం ఈ కేసు విచారణలో ఉంది. వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్, సీబీఐకి అప్రూవర్ దస్తగిరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా 'వివేకం' చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ ప్రారంభంలో పేర్కొన్నారు. 'మేం కొత్త పార్టీ పెట్టాలని అనుకుంటున్నాం... నాయన పేరు మీద' అని 'వివేకం' ట్రైలర్ ప్రారంభంలో డైలాగ్ వినిపించింది. వైఎస్ జగన్ పాత్రధారి డైలాగ్ అన్నమాట. ఆ తర్వాత 'మీ నాయనకు, నాకు రాజకీయ భవిష్యత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ' అని వివేకా స్పష్టం చేస్తారు. 'పార్టీలోకి రాకపోతే మేమే నీకు ఎదురు నిలబడాల్సి వస్తుంది'

# తేలని పొత్తుల పంచాయితీ

విజయవాడ : పొత్తుల పంచాయతీ ఏమో కానీ జనసేన బీజేపీ పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కొత్త సమస్యను తెరపైకి తెచ్చింది. ఒకవైపు జనసేన బీజేపీ కలిసి పోరాటం చేయాలని ఏపీలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలని భావిస్తోంది. అందులో భాగంగానే ప్రత్యామ్నాయ కూటమితో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని పదేపదే పవన్ కళ్యాణ్ ప్రకటన చేస్తున్నారు. మరోవైపు పవన్ ప్రకటనను స్వాగతిస్తున్న జనసేన పార్టీ నేతలు.. బిజెపికి సీట్లు ఇచ్చేందుకు మాత్రం ముందుకు రావడం లేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ తరఫున దాదాపు సీట్ల ఖరారు పూర్తయింది. అనుకున్న నియోజకవర్గాల్లో బిజెపి కోసం జనసేన సీట్లను త్యాగాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని స్వయంగా పవన్ కళ్యాణ్ కార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. అయితే దీనిపై ఇప్పుడు ఆ పార్టీ నేతలు అధినేత పవన్ కళ్యాణ్?పై తిరుగుబాటుకు సిద్ధమవుతున్నారు.ఎన్నో అంచనాల నడుమున జనసేన పార్టీతో కలిసి ఇంతకాలం అడుగులు వేస్తే.. ఇప్పుడు బిజెపి కోసం తమను త్యాగాలు చేయమని కోరడం ఏంటని నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వంపై పెద్ద పోరాటాన్ని జనసేన పార్టీ తరఫున చేస్తే.. సీట్ల సర్దుబాటు పేరుతో పక్కనపెడితే తమ రాజకీయ భవిష్యత్తు ఏమైపోవాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే సీట్లు సర్దుబాటు ప్రక్రియ దాదాపు పూర్తయిన నేపథ్యంలో ఇటు పక్క పార్టీలోకి పోలేక అలా అని అధికార పార్టీలోకి వెళ్లలేక అయోమయ స్థితిలోకి వెళ్లారు జనసేన పార్టీలోని కొందరు నేతలు.



## అంగన్వాడి చిన్నారులకు బాలామృతం ఒక వరం: ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణారెడ్డి


శామీర్ పేట, మార్చి 21 (ప్రజా కలం) : అంగన్వాడి చిన్నారులకు బాలామృతం ఒక వరమని ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం శామీర్ పేటలోని నాల్గవ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలకు ఐసిడిఎస్ పిడి అన్నప్రాసన చేసి పిల్లలకు బాలామృత ఆహారాన్ని తినిపించారు. అలాగే తల్లులకు ఎంతో ఆనందోత్సవాలతో శ్రీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకే ప్రభుత్వం అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ పౌష్టికాహారాన్ని తల్లులు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు పద్మమ్మ, రేణుక, అంగన్వాడి టీచర్లు నిర్మల, శకుంతల, పావని, భవాని తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ బస్ స్టేషన్ ఆధునికరణ కోసం మంత్రి ప్రభాకర్ కు వినతి

### రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లనగ్రోవిల సంజయ్ యాదవ్

**రాజేంద్రనగర్, శంషాబాద్, (ప్రజా కలం)**

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి శంషాబాద్ మున్సిపల్ బస్ స్టేషన్ ఆధునికరణ, బెంగళూరు నేషనల్ హైవే పైన బస్ షెల్టర్ ల నిర్మాణానికై రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్, శంషాబాద్



మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ పిల్లనగ్రోవిల సంజయ్ యాదవ్, మంచాల గణేష్ ప్రసాద్ నాగరాజు, మనోహర్ యాదవ్ మంత్రికి వినతి పత్రం అందజేశారు. అనంతరం గాంధీభవన్లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన ప్రీతం గారినిహా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీహా చైర్మన్ మెట్టు సాయి గారిని సన్మానం చేయడం జరిగింది.హౌఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి బొబ్బిలి కృష్ణయ్య శంషాబాద్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నర్సింగ్ రావు, శంషాబాద్ మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ రాచమల్ల జగన్,జయమ్మ శేఖర్ రాచమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్జిఎఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులు

### గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్

మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం గుమ్మడవెల్లి గ్రామంలో కేంద్రం నిధులు ఎన్ ఆర్ జి ఎ ఎస్ నిధులతో 38 లక్ష రూపాయలు సీసీ రోడ్లు వేయించడం జరుగుచుందని మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ముఖ్యంగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి గారు 33 లక్షల రూపాయలు నిధులకు సహకరించినందుకు గ్రామాన్ని అన్ని విధాలుగా సహకరించినందుకు వారికి మా గ్రామం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మాజీ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి 5 లక్షల రూపాయలు సహకరించినందుకు వారికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు కూడా పార్టీలకు అతీతంగా గ్రామానికి డెవలప్మెంట్ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మండల అధ్యక్షులు ఎంపీపీ మంద జ్యోతి పాండు, గ్రామ ఎంపీటీసీ రేఖ బాబురావు, మాజీ సర్పంచ్ మస్కు బాబు, మాజీ వార్డ్ మెంబర్స్ గౌని మల్లేష్ ఏ కుల మల్లేష్, మస్కు జంగమ్మ, కాట్రౌతో దేవిలాల్ నాయక్, హరిగే మమత, గ్రామస్తులు బి శ్రీనివాస్ గౌడ్, ఎస్ సురేష్ నాయక్, రావుల గణేష్, యు రమేష్, ఎస్ శంకర్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి

మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి మహేశ్వరం అభివృద్ధిపై మంత్రి కి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయండి: దమ్మని శ్రావణ్ కుమార్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు దమ్మని శ్రావణ్ కుమార్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం మల్కాజ్గిరి పార్లమెంటరీ క్యాంప్ కార్యాలయంలో మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డిని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో కలిసి పార్లమెంటరీ ఎన్నికల గురించి చర్చించడం జరిగిందన్నారు. గెలుపు దిశగా అందరు ప్రయత్నం చేయాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు. ఈకార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు అందరు పాల్గొన్నారు.

## మోడీ మూడోసారి గెలవడం ఖాయం

### ఇతర పార్టీలకు వేసి వృథా చేసుకోవద్దు
### చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల, మార్చి 21, (ప్రజా కలం)**

వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మర్పల్లి మండలం కోటమర్పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి , నరసింహా రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేను గర్వంగా తలెత్తుకొని అడుగుతున్న మోడీకి ఓటు వేయమని,ప్రతిపక్ష పార్టీలకు నాయకుని పేరు చెప్పి ఓటు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ఒకప్పుడు భారత దేశాన్ని చిన్నచూపు చూసిన దేశాలు ఇప్పుడు మన దేశ సాయం కోసం ఎదురుచూస్తున్నాయి అంటే అది మోడీ సమర్థవంతమైన నాయకత్వం గతంలో ఎంపీ గా ఉన్నపుడు ఈ మండలానికి నా నిధుల నుంచి 40 లక్షలు కేటాయించిన.మళ్ళీ గెలిచి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడతా అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నం , జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి ,ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు గాలయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, శివరాజ్, రాజు,జిల్లా ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, వివేకానంద రెడ్డి , మండల అధ్యక్షులు రామేశ్వర రెడ్డి , ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి ,గ్రామ మాజీ సర్పంచ్ రాములు, బలరాం గౌడ్ , సంతోష్ రెడ్డి , బూత్ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్, ప్రకాష్ రెడ్డి, రమేష్,మధుకర్, గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు పకడ్బందీగా చేయాలి

### : రిటర్నింగ్ అధికారి పులి సైదులు




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీల పకడ్బందీగా చేయాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి పులి సైదులు అధికారులకు సూచించారు. కుత్బాలాపూర్ నియోజవర్గం పరిధిలో గురువారం పార్లిమెంట్ ఎన్నికలో భాగంగా గాగిల్లాపూర్ చెక్ పోస్ట్ ను ఆయన పరిశీలించారు.

తనికెర విధానాన్ని అధికారులకు వివరించారు. పలు వాహనాలను పులి సైదులు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల నిబంధనల ప్రకారం 50000 /- రూపాయలకు మించి సరైన పత్రాలు లేనియాడలా అట్టి సొమ్మును సీజ్ చేయాలన్నారు. కచ్చితంగా రికార్డ్ మైంటైన్ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను టార్గెట్ చేసిన ఆర్ఎస్

హైదరాబాద్ : బీఎస్పీ పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పదే పదే అప్పులు అప్పులు అని ఆరోపణలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఈ 4 నెలల పాలనలో ఎన్ని అప్పులు చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ?6.71 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేసిందన్నారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. కానీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు నెలల్లోనే ?16,400 కోట్ల అప్పు చేసినట్లుగా వార్తలొస్తున్నాయని చెప్పారు. అనధికారికంగా కార్పొరేషన్ల పేరు మీద చేసే అప్పులు దీనికి రెండింతలు ఉంటాయని మాజీ ఐపీఎస్ ఆర్ఎస్పీ అభిప్రాయపడ్డారు. ఆ అప్పులను కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్లలో చూపించరని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ అప్పులు చేసి రాష్ట్రంలో కనీసం మౌళిక సదుపాయాలైనా కల్పించిందని, ప్రస్తుత ప్రభుత్వంలో వాటి ఊసే లేదన్నారు. కాంగ్రెస్ నేతలు కేవలం 6 గ్యారంటీల గారడి మాత్రమే చేస్తున్నారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే ఈ నాలుగు నెలల్లో మీరు చేసిన అప్పుల మీద కూడా ఏదీ దాచకుండా శ్వేత పత్రం విడుదల చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. 'నేను ఏదో ఆశించి రాజకీయాల్లోకి రాలేదు.



ఇది తెలియక కొందరు నన్ను విమర్శిస్తున్నారు. ఒకవేళ పదవులు ఆశించిన వాడిని అయితే, ప్యాకేజ్ లకు లొంగే వాడిని అయితే.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేవాడిని. నాకు ఎటువంటి స్వార్థం లేదు, నా గుండెల్లో బహుజన వాదం ఉంటుంది. రేవంత్ రెడ్డి గతంలో ఆఫర్ ఇస్తే తిరస్కరించాను. మీరు గేట్లు తెరిస్తే చేరుతున్న గొర్రెల మందలో ఒక్కణ్ని నేను కాలేను' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన వైఖరి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తనకు టీఎస్పీఎస్సీ చైర్మన్ పదవి ఆఫర్ చేయగా తిరస్కరించినట్లు బీఆర్ఎస్ లో చేరిన అనంతరం వెల్లడించారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కృషి యూత్ క్లబ్

అడ్డగూడూరు/ప్రజాకలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన సూరారం ఎల్లమ్మ కుటుంబానికి కృషి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 13000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కృషి యూత్ క్లబ్ కి రాపాక గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ముక్కాముల లింగమల్లు, ఉపాధ్యక్షులు గొలుసుల నరేష్, కోశాధికారి, మొల్కాపురి ప్రశాంత్, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యదర్శి గా మేకల పాండు

తుర్కపల్లి(ప్రజాకలం)



తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మేకల పాండు బీజేపీ జిల్లా కార్యదర్శి గా నియమింపబడ్డాడు.ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ బీజేవైఎం అధ్యక్షులు పట్నం కపిల్ నియామక పత్రాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ జిల్లా కార్యదర్శి గా నియమించినందుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపాడు. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## పల్లె దావాఖానను సందర్శించిన ఎంపీపీ

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలోని పల్లె దవాఖానాను




గురువారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరారెడ్డిపల్లి లో పనిచేస్తూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ,వారిపై కలెక్టర్కు, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, వీరారెడ్డి పల్లి పల్లె దావకాన డాక్టర్ రాహుల్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## మృతురాలు కుటుంబానికి బియ్యం అందచేత .

సంస్థాన్ నారాయణపురం. మార్చ్ 21. ప్రజా కలం.

సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన దొడ్డి గోపమ్మ గారు ఆకస్మాతుగా మరణించడం జరిగింది..వారి దశ దిన ఖర్మకు



జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నర్సింహ గారూ మృతిని కుటుంబ సభ్యులకు క్వింటల్ బియ్యం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంచాల నర్సింహా ,మాజీ వార్డ్ మెంబర్ మంచాల యేసు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంచాల మల్లయ్య ,సాతిరి రమేష్,సాతిరి గణేష్ ,దొడ్డి మధు, దొడ్డి దీపక్ తదితరులు పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సన్మానించిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి

మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శాలువాతో సన్మానించి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మహేశ్వరం అభివృద్ధిపై రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు జంగారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి

**మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి అర్బన్ ఫినాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్హా డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగాహా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతోహా సత్కరించిహాకృతజ్ఞతలు తెలియజేశారు. తన పైన నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ చల్లా కవిత బాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధాల మౌనిక శ్రీశైలం, చల్లా శ్రీనివాసరెడ్డి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కర్మంఘాట్ హనుమాన్ టెంపుల్ మాజీ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్,విజయ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి, సుభాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అందరి అభిమాన నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి ని గురువారం ఉదయం జుబ్లీహిల్స్ లో అతని నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి మర్యాద పూర్వకంగా మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వక కలిసిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు



**మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అందరి అభిమాన నాయకుడు ఎనుముల రేవంత్ రెడ్డి గారిని ఈరోజు ఉదయం జుబ్లీహిల్స్ లోని తన నివాసంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆంజనేయులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)

మహేశ్వరం మండలం పరిధిలోని గొల్లూరు గ్రామం బిఆర్ఎస్ పార్టీకి చెందిన తమ్మలి నాగ రాజు తమ్ముడు" తమ్మలి ఆంజనేయులు" అకాల మరణవార్త తెలుసుకున్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యుడు పి. సబితా ఇంద్రారెడ్డి గొల్లూరు గ్రామానికి చేరుకొని మృతుడి కుటుంబ సబ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మంద కుమార్,ఎంపీటీసీ రమేష్,పిఏసీఎస్ వైస్ ఛైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి.మనోహర్,కేసి తాండ మాజీ సర్పంచ్ మోతిలాల్ నాయక్,పిఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






# పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ పై అవగాహన సమావేశం

## సహాయ రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్

మహేశ్వరం, మార్చి 21, (ప్రజా కలం)

చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని సెక్టార్ ఆధికారులు పోలీస్ అధికారులతో సహాయ రిటర్నింగ్ అధికారి సూరజ్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు.చేవెళ్ళ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని సెక్టార్ ఆధికారులు,పోలీస్ అధికారులతో వల్నేరబల్ పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ పై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అడిషనల్ డీసీపీ మహేశ్వరం జోన్, పి.లక్ష్మీకాంత రెడ్డి, ఏసీపీ మహేశ్వరం హాజరయ్యారు.ఆర్ డి ఓ సూరజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సెక్టార్ అధికారి తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లను సందర్శించి, వాటిలో కనీస సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు, అలాగే తమ తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్ ల ఓటర్లతో మాట్లాడి ఎన్నికల సమయంలో ఎదుర్కొనే సమస్యలను తెలుసుకొని పరిష్కరించేలా సూచనలు చేశారు.

అదేవిధంగా అడిషనల్ డీసీపీ, ఏసీపీ మహేశ్వరం గార్లు వల్నేరబల్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన మ్యాపింగ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె. మాధవి రెడ్డి, తహశీల్దార్ బాలాపూర్ మండలం, కె. గోపాల్, తహశీల్దార్ కందుకూర్, కె.శేఖర్, ఎలెక్షన్ నాయిబ్ తహశీల్దార్, సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్..

**- మహిళ మెడలో నుండి పుస్తెలతాడు దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్..**
**- ఇరవై ఆరు బైక్ లను స్వాధీనం చేసుకొన్న పోలీసులు**
**- నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు..**
**- డీసీపీ రాజేష్ చంద్ర**

వలిగొండ /బీబీనగర్,మార్చి 22 ప్రజాకలం: ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసి విక్రయించి సొమ్ము చేసుకుంటున్న దొంగను అరెస్ట్ చేసి 26 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు యాదాద్రి భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర తెలిపారు.గురువారం బీబీనగర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిసిపి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన కొండమడుగు మెట్టు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా కొండమడుగు గ్రామానికి చెందిన కుతాడి భానుచందర్ టీఎస్ 30 బి 9841 వాహనంపై అనుమానాస్పదంగా కనిపించడంతో విచారించగా వాహనాల చోరికి పాల్పడుతున్నట్లు గుర్తించారు. జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తూ వాటిని విక్రయించి జల్సాలు చేస్తున్నట్టు గుర్తించారు.అతని వద్ద సుమారు 12 లక్షల విలువ గల 26 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించామని తెలిపారు.నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, నెంబర్ ప్లేట్స్ వంచిన, అడ్డంగా మాస్కులు స్టిక్కర్స్ వేసి వాహనదారులు నడిపితే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పుస్తెలతాడు దొంగలించిన వ్యక్తి అరెస్టు

ఈనెల 15వ తేదీన టీవీఎస్ ఎక్సెల్ పై భువనగిరి నుండి బస్వాపురం వైపుకు వెళుతున్న పులి చంద్రకళ,రామచంద్రయ్య భార్యభర్తలను వెంబడించి మహిళా మెడలో పుస్తెలతాడును దొంగలించిన భువనగిరి మండలంలోని నమత్ పల్లి గ్రామానికి చెందిన ఎల్లంల మధు రాయగిరి చౌరస్తా వద్ద పోలీసులకు పట్టుబడ్డాడు. అతని వద్ద సెల్ ఫోన్,పల్సర్ బైక్,4 తులాల పుస్తెలతాడును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు పేర్కొన్నారు.ద్విచక్ర వాహనాల దొంగలను పట్టుకున్న ఎస్సై రమేష్,సిబ్బందిని సిపి అభినందించారు.ఈ సమావేశంలో ఏసిపి రవికిరణ్ రెడ్డి,సీఐ ప్రభాకర్ రెడ్డి,ఎస్ఐ లు శివనాగప్రసాద్ రమేష్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో పాటతో మతోన్మాదాన్ని ఎండగడతాం




వలిగొండ మార్చి 22 ప్రజాకలం: రానున్న సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజానాట్యమండలి కళాకారులమంతా పాటతో మతోన్మాదాన్ని ఎండగడతామని ప్రజానాట్యమండలి మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సిర్పంగి శ్రీరాములు అన్నారు. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో కొమ్ము స్వామి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మతోన్మాదం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజా కళలు అంతరించిపోయి కళాకారులు జీవన విధానాన్ని మరుగునపడి కూలి పనికి వ్యవసాయ పనికి వెళుతున్నారని,వీరి పట్ల పాలక ప్రభుత్వాలు కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న కళాకారుల జీవిత స్థితిగతులు మాత్రం మారడం లేదన్నారు.అనేక ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో కళాకా రులు ప్రజలని చైతన్యం చేసి ఉద్యమాలకు ఊపిరి పోసారని అలాంటి కళాకారులను పాలక ప్రభుత్వాలు పట్టించుకో కపోవడం దారుణమన్నారు.ఈ నేపథ్యంలో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదాన్ని పాటతోనే ఎండగడతామని కళాకారులు కవులు మేధావులు అంతా ఒక్కటై మతోన్మాద బిజెపిని ప్రజల్లో పాట ద్వారా ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,పల్చం లింగం గౌడ్,తదితరులు పాల్గొన్నారు.






# మలక్ పేట గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం

శామీర్ పేట, మార్చి 21 (ప్రజా కలం ): మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలోని లాల్ గడి మాలకపేట గ్రామంలో గురువారం మెడిసిటీ ఆస్పత్రి వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో 132 మందికి షుగర్, బీపీ, పరీక్షలు చేయడం జరిగింది. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళను 33 మందిని రిఫర్ రాయడం జరిగింది. వీరిని మెడిసిటీ హాస్పిటల్ కు పంపించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ బిల్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, రంజిత్, అభిలాష్, డాక్టర్లు ఒమార్, అభిషేక్, వైభవి, దివ్య, సమ్రాన్, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, పూజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అవినీతి జరిగితే ఎవరిని ఉపేక్షించం:

వలిగొండ మార్చి 22 ప్రజాకలం: అవినీతి జరిగితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని మత్స్య పారిశ్రామిక సహకార అసిస్టెంట్ డైరెక్టర్ రాజారాం అన్నారు.గురువారం మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అవినీతి చేసినట్లు సంఘం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై గ్రామ పరిధిలోని మత్స్య సహకార సంఘం భవన ఆవరణలో విచారణ



చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షునిపై వచ్చిన ఆరోపణల పైన విచారణ నిర్వహిస్తామని, సంఘం యొక్క లావాదేవీల పుస్తకాలను స్వాధీనపరచుకొని పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని,విచారణలో అవినీతి జరిగినట్లు రుజువైతే అవినీతి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి నెల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అలా జరిగితే అవినీతికి ఆస్కారం ఉండదని ఆయన అన్నారు.విచారణ సందర్భంగా సంఘం సభ్యులు గత పది సంవత్సరాల నుండి సంఘంలో ఎలాంటి లావాదేవీలు చూపించలేదని, సంఘం మాత్రం లక్షల్లో అప్పులు ఉన్నట్లు చూయిస్తూ అవినీతి చేస్తున్నట్లు వివరించారని ఆయన తెలిపారు.విచారణ జరుగుతున్న సమయంలో సంఘం అధ్యక్షులు,సంఘం సభ్యులకు మధ్యన వాగ్వదం చోటుచేసుకుంది.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ నర్సింగరావు,రవి నాయక్,సూరబోయిన దయాకర్,బత్తెపు శేఖర్, కలువల లింగస్వామి,నిమ్మల శేఖర్,గుర్రాల రాములు,చెవ్వ మధు,మారబోయిన పరుశురాం,మారబోయిన అంజయ్య,మారబోయిన జనార్ధన్,చెవ్వ పవన్,నిమ్మల ప్రసాద్,చెవ్వ నాగరాజు, ఇట్టబోయిన మల్లేష్,నిమ్మల నవీన్,ముదిరాజు కుల సంఘం సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీ పట్టివేత

వలిగొండ మార్చి 22 ప్రజాకలం: మండల పరిధిలోని గోకారం గ్రామ మూసి పరివాహక ప్రాంతం నుండి బుధవారం రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని విశ్వసనీయ సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న కర్నాటి శివశంకర్ కు చెందిన లారీని పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తగరలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ లాల్ తెలిపారు.



# సీఎం కేజ్రీవాల్ అరెస్టు



మొదటి పేజీ తరువాయి...

ఈ అంశాన్ని అత్యవసర జాబితాలో చేర్చి గురువారం రాత్రి విచారణ జరిపించేలా లీగల్ టీమ్ అన్ని ప్రయత్నాలు చేసింది. అయితే ఈ పిటిషన్‌ను అత్యవసరంగా ఈ రోజు విచారించేందుకు నిరాకరించిన సుప్రీంకోర్టు.. శుక్రవారం విచారణకు తీసుకోనున్నట్లు తెలిపింది.

కేజ్రీవాల్ గొంతు అణచివేసేందుకే.. అసెంబ్లీ స్పీకర్

కేజ్రీవాల్ ఇంటికి ఈడీ అధికారుల రాకపై దిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్ స్పందించారు. మనీశ్ సిసోదియాను అరెస్టు చేసినా ఇప్పటివరకు ఏమీ దొరకలేదన్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ గొంతు అణిచివేసేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

## పదవిలో ఉండగా అరెస్టయిన తొలి సీఎం!



హైదరాబాద్, మార్చి 21(ప్రజాకలం ప్రతినిధి):

మద్యం పాలసీ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. గురువారం సాయంత్రం సీఎం నివాసానికి చేరుకున్న ఈడీ బృందం.. ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పదవిలో ఉండగా అరెస్టును ఎదుర్కొన్న తొలి ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కావడం గమనార్హం. ఈ క్రమంలో సీఎం పదవి నుంచి వైదొలిగిన తర్వాత అరెస్టైన వారి జాబితాను పరిశీలిస్తే.. లాలూ ప్రసాద్ యాదవ్, జయలలిత మొదలు ఓం ప్రకాశ్ చౌతాలా (హరియాణా), మధు కోడా (ఝార్ఖండ్), హేమంత్ సోరెన్ (ఝార్ఖండ్) వంటి నేతలు ఉన్నారు.

లాలూ ప్రసాద్ యాదవ్: 1990–1997 మధ్యకాలంలో బిహార్ ముఖ్యమంత్రిగా లాలూ ప్రసాద్ యాదవ్ పనిచేశారు. దాణా కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూతోపాటు మాజీ సీఎం జగన్నాథ్ మిశ్రాలను 2013లో న్యాయస్థానం దోషిగా తేల్చింది. అనంతరం జైలుకు వెళ్లిన ఆయన.. బెయిల్‌పై బయటకు వచ్చారు.

జయలలిత: 1991–2016 మధ్యకాలంలో పలుసార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పనిచేశారు. కలర్ టీవీల కొనుగోళ్ల వ్యవహారంలో అవకతవకలకు సంబంధించిన కేసులో డిసెంబరు 7, 1996లో అరెస్టయ్యారు. అప్పుడు నెల రోజుల పాటు జైలులో ఉన్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో 2014లో న్యాయస్థానం ఆమెను దోషిగా తేలుస్తూ తీర్పు వెల్లడించడంతో మరోసారి జైలుకు వెళ్లాల్సి వచ్చింది.

ఓంప్రకాశ్ చౌతాలా: 1989–2005 మధ్య హరియాణా ముఖ్యమంత్రిగా పలుసార్లు పనిచేశారు. ఉపాధ్యాయ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసులో 2013లో ఆయన దోషిగా తేలడంతో పదేళ్ల శిక్ష పడింది. అనంతరం అక్రమాస్తుల కేసులో 2022లో కోర్టు ఆయనకు మరో నాలుగేళ్లు శిక్ష విధించింది.

మధు కోడా: 2006–2008 మధ్య ఝార్ఖండ్ సీఎంగా పనిచేసిన మధు కోడా.. మైనింగ్ కేసులో 2009లో అరెస్టయ్యారు.

హేమంత్ సోరెన్: 2013–2024 మధ్య కాలంలో ఝార్ఖండ్ సీఎంగా పనిచేసిన హేమంత్ సోరెన్.. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణను ఎదుర్కొంటున్నారు. ఆయన ఈఏడాది జనవరి 31న అరెస్టయ్యారు. అంతకుముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. ఆ స్థానంలో జేఎంఎం సీనియర్ నేత, చంపయీ సోరెన్‌ను కొత్త ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు.




# మాదిగల నోట్లో మట్టి కొడుతున్న కాంగ్రెస్

**-మాలలను తలపైకి ఎక్కించుకొని మాదిగలను పాదాల కింద అణగద్రొక్కుతున్న కాంగ్రెస్**

**-మాదిగ ప్రజలారా! ఆలోచించండి.....**

హైదరాబాద్, మార్చి 21(ప్రజాకలం ప్రతినిధి):

మరోసారి మాదిగలను అనగతొక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. మాదిగల నోట్లో మట్టి కొడుతుంది. మాలలను తలకి ఎక్కించుకొని మాదిగలను పాదాల కింద తొక్కుతున్న వైనాన్ని తీవ్రంగా ఎండగట్టారు. గురువారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ పై విధంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందని విషయాన్ని గుర్తు చేసుకుంటూ మరోసారి కూడా అదే మోసానికి తెర లేపుతుంది.. మాలలను పక్కన పెట్టుకొని మాదిగలను మాత్రం దూరం చేస్తూ అవమాన పరుస్తుంది. మూడు ఎస్సీ ఎంపీ స్థానాల్లో రెండు మాలలకు కేటాయించి మాదిగలకు అన్యాయం చేసింది.

రిజర్వేషన్ స్థానాలను మాలలకు దోచి పెట్టింది.

ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ పదవీ, పార్టీ పదవులలో కీలక స్థానాలు మాలలకు ఇచ్చి వారి మీద ఎనలేని ప్రేమను చాటుకుంది. ఇప్పుడు ఎంపీ స్థానాలను కూడా దారాదత్తం చేసింది. ఒక కుటుంబానికీ ఇప్పటికే రెండు ఎమ్మెల్యే పదవులు ఉన్నప్పటికీ మళ్ళీ అదే కుటుంబానికీ ఎంపీ టికెట్ ఇచ్చింది. తరతరాలుగా మాల సామాజిక వర్గంలోని ఒక్క కుటుంబ సేవలో కాంగ్రెస్ పులకరించిపో తుంది. కాంగ్రెస్ ను వదిలిపోయినా, కాంగ్రెస్ అధిష్టానాన్ని తిట్టినా, కాంగ్రెస్ నేతల మీద దుమ్మెత్తి పోసినా, ఆ పార్టీ ఈ పార్టీ తిరిగి తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినా అదంతా దులుపుకొని ఎందుకో ఆ కుటుంబం మీద కాంగ్రెస్ అంత ప్రేమ చూపుతుంది. తెలంగాణలో మాదిగల జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ అవకాశాలకు, అధికారాలకు కాంగ్రెస్ దూరం పెడుతుంది. న్యాయంగా రెండూ ఎంపి స్థానాలు మాదిగలకు రావాలి. కానీ మాలలకు ఇచ్చారు. మాదిగలను అణచివేసే కాంగ్రెస్ పార్టీకి మాదిగలు ఎందుకు ఓట్లు వేయాలి? మాదిగ ప్రజలారా ఆలోచించండి



## త్రిముఖ పోరులో ఎప్పుడూ బిఆర్ఎస్ దే విజయం

**: ఎమ్మెల్యే కేపి.వివేకానంద**

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

త్రిముఖ పోటీలో ఎప్పుడు బిఆర్ఎస్ కే విజయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. కొడంగల్ లో ఓడి మల్కాజిగిరిలో గెలిచిన రేవంత్ రెడ్డి చేసింది ఏమి లేదు. హుజురాబాద్ లో ఓడిన ఈటెల మల్కాజిగిరిలో గెలిచినా చేసేది ఏమీ లేదుని, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్ తోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో పరిచయ కార్యక్రమంలో ప్రతిపక్షాలపై ఎమ్మెల్యే కేపి. వివేకానంద విరుచుకుపడ్డారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు. గురువారం కుత్బుల్లాపూర్ గండిమైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పరిచయ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపి. వివేకానంద పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ప్రచార కార్యక్రమంలో వ్యవహరించాల్సిన వ్యూహాలపై బిఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం నేడు అన్ని రంగాలలో నెంబర్ వన్ స్థాయిలో ఉందంటే దానికి కారణం పాలనపై తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కి ఉన్న పాలనా దక్షత, అనుభవం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలపై, వారి అభ్యున్నతికై పాటుపడాలనే ఉత్సాహం, దూరదృష్టి మాత్రమే గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ స్థాయిలో నిలిపి బంగారు తెలంగాణగా మారుస్తే, ప్రజలను కన్ఫ్యూజ్ చేస్తూ గద్దనెక్కిన కాంగ్రెస్ పాలకులు అభివృద్ధిని గాలికి వదిలేసి వారి కుర్చీలు కాపాడుకోవడానికి ఐదేళ్ల కాలం పడుతుందే తప్పా అభివృద్ధి చేసేది ఏమీ ఉండదన్నారు. దేశ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి పార్టీల చరిత్రలను ఒకసారి గమనిస్తే ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసే నాయకుడు ఒక్కడులేని పార్టీ కాంగ్రెస్ అయితే, పదేళ్లలో పది ప్రభుత్వాలను కూల్చిన ఘనత బిజెపి పార్టీదేనన్నారు. ఇలా ఎప్పుడూ తమ స్వార్థం కోసం పనిచేసే పార్టీలు జాతీయ పార్టీలైతే, ప్రజా సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేసే పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలను నమ్మి ప్రజలు కాస్త కన్ఫ్యూజ్ అయి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన, రికార్డు స్థాయి గెలుపు మాత్రం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేరిట బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. స్థానిక నాయకులపై ఉన్న కాస్త అసంతృప్తితోనే కొన్ని స్థానాలను కోల్పోయినా కెసిఆర్ పై ప్రజలకు ఎటువంటి కోపం లేదన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నాయకుల, కార్యకర్తల సమన్వయం, ఎమ్మెల్యే వివేకానంద మా ఇంటి బిడ్డ అని పనిచేయడంతో 85,576 ఓట్ల భారీ మెజార్టీని సాధించి రాష్ట్రం మొత్తం నేడు కుత్బుల్లాపూర్ వైపు చూసేలా చేశారన్నారు. మన గెలుపుని రెండు జాతీయ పార్టీల నాయకులు జీర్ణించుకోలేక కార్యకర్తలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, కార్యకర్తలేవరూ భయపడవద్దని మీకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందన్నారు. ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గురించి వస్తే గత 20 ఏళ్ల కాలంలో బస్తీలు, కాలనీల్లో మధుర ట్రస్ట్ పేరుతో ఉచిత వైద్య శిబిరాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని ప్రజలకు సేవ చేసే నాయకుడే ప్రజలకు కావాలని, ఎన్నికలప్పుడు హెలికాప్టర్లలో వచ్చి హాయ్... బాయ్ చెప్పే నాయకులు అవసరం లేదన్నారు. స్థానికంగా మన నాయకుడు మనకు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. కొడంగల్ లో ఓడి మల్కాజిగిరిలో గెలిచిన రేవంత్ రెడ్డి చేసింది ఏమి లేదు. హుజురాబాద్ లో ఓడిన ఈటెల మల్కాజిగిరిలో గెలిచినా చేసేది ఏమీ లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీయే మల్కాజిగిరి ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించాలన్నారు.

# అత్యంత శక్తివంతుడు ప్రధాని మోడి

**-బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**



చేవెళ్ల , మార్చి 21, (ప్రజా కలం)

అత్యంత శక్తివంతుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. శంకరపల్లి మండలం శంకేపల్లిలో గురువారం సమావేశం నిర్వహించారు. సర్జికల్ స్ట్రైక్ అనంతరం జరిగిన సంఘటన ఆయన మాటల్లోనే.. 'అది ఫిబ్రవరి 27, 2019, పాకిస్తాన్ సరిహద్దులలో మన నిఘా విమానాలు ఉన్నాయి. అవి మిగ్ 21 విమానాలు, బాగా పాతవి, అరవై ఏళ్ల క్రితం విమానాలు, ఒక మిగ్ విమానంలో స్క్వాడ్రన్ లీడర్ అభినందన్ వర్ధమాన్ ఉన్నారు. అటునుంచి అత్యాధునిక ఎఫ్ 16 యుద్ధ విమానాలు (అమెరికా నుంచి కొన్నవి). ఈ విమానాలతో దాడి చేశారు. చాకచక్యంగా ఒక ఎఫ్ 16 యుద్ధ విమానాన్ని కూల్చి వేశారు. తత్తరపాటుకు గురైన పాకిస్తాన్ సైన్యం మూడు విమానాలతో వెంబడించి ఫైరింగ్ చేయడం ప్రారంభించారు. దీంతో అభినందన్ వర్ధమాన్ ప్యారాచూట్ సాయంతో కిందకి దిగారు. అక్కడ చాలామంది ప్రజలు ఉన్నారు, భారత్ మాతాకీ జై అన్నారు, అక్కడ ఉన్న వారు పాకిస్తాన్ జిందాబాద్ అంటూ రాళ్లు, కర్రలతో కొట్టారు, అనంతరం పాకిస్తాన్ ఆర్మీ పట్టుకెళ్లి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కొట్టరు, ఈ ఫొటోలు బయటికి రావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరవై నాలుగు గంటల్లో విడిచిపెట్టకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దీంతో విడిచిపెట్టారు' అని తెలిపారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సత్తా అన్నారు. అత్యంత శక్తివంతమైన నాయకుడు పరిపాలించడం చాలా అవసరమన్నారు. ఇక శంకేపల్లి విషయానికి వస్తే.. ఇది చైతన్యవంతమైన గ్రామం అన్నారు. అత్యధికంగా విద్యావంతులు ఉన్న గ్రామమన్నారు. ఈ ఊరు నుంచి చాలామంది జర్నలిస్టులు ఉన్నారన్నారు. మీరంతా ఆలోచించి ఓటు వేయాలన్నారు.

ఈ గ్రామానికి ఆరుసార్లు వచ్చానన్నారు. ఇరవై లక్షల రూపాయల ఖర్చుతో రెండు డ్రెయినేజీలు కట్టించానన్నారు. ఒక కల్వర్టు కూడా పూర్తి చేశానన్నారు. ప్రజా సేవ అంటే ఇష్టమన్నారు. గెలిచాక కూడా ప్రజలతో మమేకం కావడం, అక్కడ సమస్యలు తెలుసుకోవడం పరిష్కరించడం చేస్తానన్నారు. గతంలో ఏ ఎంపీ అయినా నాలా వచ్చారా! అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ పేరు చెప్పి ఓట్లు అడిగే పరిస్థితి లేకపోవడంతో.. అసాధ్యమైన హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. ఏ పార్టీ అయితే, దేశాభివృద్ధికి పాటుపడుతుందో ఆలోచించి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జాయింట్ కన్వీనర్ సింగపురం రమేష్, అసెంబ్లీ కన్వీనర్ ప్రతాపరెడ్డి, సంకేపల్లి మాజీ సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి, వికారాబాద్ ఎస్సీ మోర్చా కాలయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు రాములు గౌడ్, వైభవ్ రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ ఎన్‌కౌంటర్ బూటకం..

**24న తెలంగాణ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపు..**

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల చేసింది. మార్చి 19 కోళ్లమర్క అడవిలో జరిగిన కాల్పులను బూటక ఎన్‌కౌంటర్‌గా అభివర్ణించింది. ఇందుకు నిరసనగా మార్చి 24న తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చింది. పోలీసులు చేసిన హత్యల్లో మావోలు ప్రాణాలు కోల్పోయారని లేఖలో జత చేసింది. ఎన్‌కౌంటర్లపై హైకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న వారిపై సెక్షన్ 302 కింద కేసు నమోదు చేయాలని కోరింది. స్వచ్ఛందంగా బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది. కాగా.. మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో పోలీసులు మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.



ఈ ఘటనలో నలుగురు నక్సలైట్లు మృత్యువాత పడ్డారని సీనియర్ అధికారి తెలిపారు. రేపన్‌పల్లి సమీపంలోని కోళ్లమర్క కొండల్లో సోదాలు నిర్వహిస్తున్న సమయంలో నక్సలైట్లు కాల్పులు జరిపారు. ప్రతిగా పోలీసులు సైతం కాల్పులు జరపడంతో నలుగురు నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిపై రూ.36 లక్షల నగదు బహుమతి రివార్డు ఉండటం గమనార్హం.

## ఉప్పలోజు బ్రహ్మాచారికి 'డాక్టర్ ఆఫ్ లేటరసి అవార్డు'

మేడిపల్లి (ప్రజాకలం) –బోడుప్పల్ ఆలూరి కల్చరల్ అండ్ సోషన్ ఆర్గనైజేషన్, ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ అండ్ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖా సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో కవి సమ్మేళనం, సినీ గాన లహరి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు (డ్రాయింగ్) ఉప్పలోజు బ్రహ్మాచారి 'డాక్టర్ ఆఫ్ లేటరసి అవార్డు' గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. ఆర్గనైజేషన్ నిర్వహకులు మిల్సన్, కళ్యాణ్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రహ్మాచారిని షాలువాలు, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి ఉప్పలోజు సతీమణి సక్కుబాయి, కుమారుడు ఉప్పలోజు రవిచంద్ర, కుటుంబ సభ్యులు సుభాషిణి, విజయ, స్వీటీ, రవి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com